సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 13, జనవరి 2024 పేజీలు - 8


# నల్లగొండ పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



<u>నల్లగొండ జిల్లా బ్యూరో</u>

నల్లగొండ పట్టణంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హరిచందన పరిశీలించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పట్టణంలో నిర్మించిన ఐ.టి.టవర్, పట్టణంలోని ఏర్పాటు చేసిన జంక్షన్‌లు, ప్రతి పాదిత ఫుడ్ బజార్, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, బీట్ మార్కెట్ వద్ద ప్రస్తుతం ఉన్న రైతు బజార్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీట్ మార్కెట్ వద్ద ప్రస్తుతం ఉన్న రైతు బజార్ ను సందర్శించి కూరగాయల రైతులతో కలెక్టర్ మాట్లాడారు. మేకల అభినవ్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంను సందర్శించారు. ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్‌లో చిన్న చిన్న రిపేర్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో, బ్యాడ్మింటన్, అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కౌంటింగ్ సెంటర్ పరిశీలన అనంతరం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పల పల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిపాదిత సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లా లోని మూడు నియోజకవర్గాలు నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని రానున్నట్లు అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూం లు, కౌంటింగ్ రూంలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ. రవి, పంచాయితీ రాజ్ ఎస్. ఈ. తిరుపతయ్య, ఈ. ఈ. భూమన్న, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్యనారాయణ, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డి.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాత

### దుడుకు లక్ష్మీనారాయణ

వివరాలు 8లో

# పోషణ భారమై శిశువిక్రయం



తిరుమలగిరి (సాగర్), మేజర్‌న్యూస్ః తిరుమలగిరి మండలం, రంగుండ్ల గ్రామానికి చెందిన, అంగోతు సేవ సన్ ఆఫ్ భీమ్లా, జ్యోతి అను దంపతులకు ఒక బాబు, ఇద్దరు పాపల సంతానం కలరు. మూడవసారి సంతానంగా, 3 నెలల క్రితం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు పుట్టిన ఆడ పిల్లని, అక్కడే అక్కడి హాస్పిటల్ లో స్వీపర్‌గా పని చేస్తున్న కనగల్ మండలం, కురంపల్లి గ్రామానికి చెందిన ఈసం వరమ్మ వైఫ్ ఆఫ్ లేట్ నరిసింహ అనే మహిళ ద్వారా, పిల్లలు లేనటువంటి నాంపల్లి మండలం, పసూనూర్ గ్రామానికి చెందిన బుత్తల సైదులు సన్ ఆఫ్ అబ్బయ్య అనే దంపతులకు 1,55,000/(లక్ష యాభై ఐదు వేలు) రూపాయలకు అమ్ముకున్నారు. ఇట్టి విషయంలో రంగుండ్ల అంగన్ వాడి టీచర్ ద్వారా సమాచారం తెలిసి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ పిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి, పాప ని చైల్డ్ వెల్ఫేర్ వారికి అప్పగించి, పాప అమ్ముకున్న వారిని, కొన్న వారిని మధ్యవర్తిని మొత్తం 5 మందిని అరెస్ట్ చేసి ఈ రోజు కోర్టుకి పంపనైనది. ఎవరైనా పిల్లలను అమ్ముకోవడడం కానీ, కొనడం కానీ చేసిన మధ్యవర్తిగా ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడును. ఇట్లు వి.సురేష్, ఎస్, తిరుమలగిరి పి.ఎస్.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన

<u>నల్లగొండ జిల్లా బ్యూరో</u>

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యేయేట్స్ నియోజకవర్గంకు 01-11-2023 కంటే ముందు (3) సంవత్సరాలకు డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు సంబంధించి ప్రతి ఎన్నికకు నూతన ఓటర్ జాబితా తయారు చేస్తాం కనుక, ఇంతకు ముందు కూడా ఓటరుగా ఓటు వేసిన వారు కూడా తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రాడ్యుయేట్స్ నియోజవర్గంకు దరఖాస్తులను తహసిల్దార్ ఆఫీస్ లో స్వయంగా గాని లేదా ceotelangana.nic.in అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించి, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14 వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4వ తేదీ నాడు తుది జాబితా విడుదల చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2024 లో భాగంగా



ఓటరుగా నమోదు చేసుకునేవారు 01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ నెల 20,21 తేదీలలో అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, బిఎల్‌ఓలు పోలింగ్ బూత్‌ల్లో అందుబాటులో ఉంటారని, అర్హులైన ఓటర్‌లు ఓటర్ జాబితాలో ఓటర్‌గా నమోదుకు, మార్పులు, చేర్పులకు నిర్ణీత దరఖాస్తు ఫారం ల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె వివరించారు. పార్లమెంట్ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రచార సామాగ్రి, వాహనాలు, మొదలగు వస్తువుల యొక్క రేట్స్‌కు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో ఆమోదించడం జరిగింది అని ఆమె ప్రకటించారు. ఈ సమావేశంలో శంకర్ నాయక్ (కాంగ్రెస్), గుమ్మల మోహన్ రెడ్డి(కాంగ్రెస్),బక్క పిచ్చయ్య(బిఆర్ఎస్), ఒంటెపాక యాదగిరి(బిఎస్‌పి) పోతేపాక లింగస్వామి(బిఎస్‌పి), మహమ్మద్ అహ్మద్ మాలిక్(ఎఐఎంఐఎం), పి. నర్సిరెడ్డి(సీపీఎం) తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి

## లోక్‌సభ ఎన్నికల్లో నా త నయుడు అమిత్ రెడ్డి పోటీలో ఉంటాడు

## నల్లగొండ లేదా భువనగిరి నుంచి పోటీ

## చిట్ చాట్ లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



<u>నల్లగొండ జిల్లా బ్యూరో</u>

వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయం లోఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పీకి నీరు రావడంలేదని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్లగొండ లేక భువనగిరి ఏదో ఒక నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేస్తారని అన్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు ఉమ్మడి జిల్లాలోని దాదాపుగా అన్ని అసెంబ్లీలు తమ పరిధిలోకి వచ్చాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం సహజము అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలి పై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు లాంటి రాజకీయాలు తెలంగాణలోకి రావద్దని తాను కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నెల పరిపానలపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని ఆయన అన్నారు.

# ముగ్గులు సాంప్రదాయాలకు ప్రతీకలు

### కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, కౌన్సిలర్ కొల్లా ప్రసన్న లక్ష్మి కోటిరెడ్డి









కోదాడ, మేజర్‌న్యూస్ : ముగ్గులు సాంప్రదాయాలకు ప్రతీకలని కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, 19వ వార్డు కౌన్సిలర్ కొల్లా ప్రసన్న లక్ష్మి కోటిరెడ్డి అన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేసి మాట్లాడారు. పల్లె శిల్ప, రజిత, నాగజ్యోతి, కళ్యాణి, సంగిశెట్టి నళినిలకు బహుమతులు అందజేశారు. డేగ శ్రీధర్, వీరబాబు, దాతలు బ్రహ్మారెడ్డి, డాక్టర్ సురేష్, పబ్బిశెట్టి రమేష్, పోటు రంగారావు, బాలకోటిరెడ్డి, బాలాజీ, డీఎన్ స్వామి, కొల్లు రామతులసి పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ఆధ్వర్యంలో అవగాహన

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో అవగాహన కార్యక్రమం మండలంలోని చిత్తలూరు అంగన్వాడీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత గురించి మహిళలు ఇంట్లో, సమాజంలో ఎదుర్కోనే హింస గురించి వివరించారు. బాల్య వివాహాలు హెల్ప్‌లైన్ నెంబర్లు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు శోభారాణి, వసంత తదితరులు పాల్గోన్నారు.



# తాలుకా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని గురజాల గ్రామంలో తాలూకా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గుండా శ్రీనివాస్ , మాజీ సర్పంచ్‌లు మారం వేణుగోపాల్ రెడ్డి, నూను బోతు అంజయ్య హజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. క్రీడల వల్ల వ్యక్తుల మద్య స్నేహ భావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొక యాదయ్య, పనికెర కమలాకర్ , ముత్యాల ఉపేంధర్, వేముల వెంకన్నలతో పాటు క్రికెట్ ఆర్గనైజర్స్ పాల్గోన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో



నిడమనూరు, మేజర్‌న్యూస్ః నిడమనూరు మండల కేంద్రంలో అనుముల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి మూడో సెంటర్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పూర్వ ప్రాథమిక విద్య ఉద్దేశం ఆరోగ్య లక్ష్మిచ పౌష్టికాహారం, చదువు గురించి తల్లులకు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రంలో ఎల్కేజీ, యూకేజీ చదువులు పిల్లలు మంచి అలవాట్లు క్రమశిక్షణ అన్ని అంగన్వాడీల లోన రావాలని టీచర్లను ఉద్దేశించి మాట్లాడారు. బేటి బచావో బేటి పడావో కింద ఆత్మస్థైర్యంతో ఆడపిల్లలు చదువుకొని ఎదగాలని సమస్యలను అధిగమిస్తూ మెలగాలని తెలియజేశారు. గర్భిణీ, బాలింతలు ఆరోగ్య సంరక్షణ చూపించుకుంటూ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం ఆకుకూరలు, ఐరన్ సంబంధించినవి తినాలని రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, సుగుణమ్మ, వహీదా, పద్మజ, పద్మావతి, ఝాన్సీ పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు





గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః కల్మల్ చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ మహిళలందరూ పాల్గొని సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని తెలియజేసేలా ముగ్గులు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ మహిళలు విచ్చేసి, చిన్న పెద్ద తేడా లేకుండా ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో మొత్తం 19 మంది పాల్గొన్నారు. మొదటి బహుమతి దామోదర రాధ, (1,116/  నగదు)లు, రెండవ బహుమనతి బచ్చలకూరి కనకదుర్గ(816/ నగదు) మూడవ బహుమతి జి. సుజాత(616/ నగదు) నాల్గవ బహుమతి కె. స్వాతి (516/ నగదు). మొదటి బహుమతి దాత: కమిటీ గౌరవ సలహాదారులు, తెలంగాణ జైళ్లశాఖ మాజీ ఐజి బచ్చు సైదయ్య, మిగతా 15 మందికి బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిపల్లి కెవికె సీనియర్ శాస్త్రవేత్త సుగంధి, గరిడేపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, గరిడేపల్లి వైస్  ఎంపీపీ గుత్తి కొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కల్మల్ చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య, మహిళ కమిటీ అధ్యక్షురాలు అనంత్, ప్రమీల, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, ఉపాధ్యక్షులు పోతురాజు పెద చంద్రయ్య, బాలెన వెంకటకృష్ణ, కమిటీ సభ్యులు రువ్వ నరసయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ రఫీ మృతి పట్ల సంతాపం



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ రఫీ మృతి పట్ల ఎమ్మెల్యే పద్మావతి సంతాపం తెలిపారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. మహ్మద్ రఫీ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై దేశ ఆందోళనలు జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

### సిఐటియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక, మతోన్మాద విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఆందోళనలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో దాసరి పాండు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం, క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. రోజుకో చట్టం, పూటకో నిబంధనలతో శ్రమ దోపిడీ చేస్తుందన్నారు.  నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేస్తూ కార్మికుల సంఘటిత శక్తిని విచ్చిన్న చేస్తూ కార్మిక పోరాటాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. మతం పేరుతో కార్మిక వర్గంలో విభజన తెస్తూ రాజ్యాంగ విలువల్ని కాలరాస్తుందన్నారు. నూతన మోటర్ వెహికిల్ చట్టం ద్వారా ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు యండి పాష, గొరిగె సోములు, సహాయ కార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, జిల్లా నాయకులు ఆదిమూలం, నందిశ్వర్, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ముగ్గుల పోటీలు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగ సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్, చైత్ర ఫౌండేషన్ ఆదర్వంలో 14వ తేదిన మండల కేంద్రంలోని వద్ల మార్కెట్ యార్డ్ ఆవర్ణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తునట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల మహిళలు. ఉదయం 10 గంటల లోపు వచ్చి పేర్లు నమోదు చేసుకోవలన్నారు.

# అనుముల ప్రాజెక్టు సెక్టార్లలో మహిళ సాధికారతపై సమావేశం

నాగార్జునసాగర్, సూర్య న్యూస్ : ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలోని అనుముల తండాలో మహిళలకు, మహిళా సాధికారతపై మీటింగ్ ఏర్పాటు చేయనైన

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్రి ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటి? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరువుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృాఎతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృాఎతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృాఎతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృాఎతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృాఎతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృాఎతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృాఎతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృాఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృాఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృాఎశ్యమైన చర్య. ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది.

# ఆర్అండ్‌బి రోడ్డు కిరువైపులా బౌండరీలను ఏర్పాటు చేయాలి

### ఎంపీపీ కరీం పాషా



కనగల్, మేజర్‌న్యూస్ : ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా బౌండరీలను గుర్తించాలని ఎంపీపీ కరీం పాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా బౌండరీలను గుర్తిస్తే హరితహారం చెట్లను కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్ ను నిర్మాణం చేస్తున్న భూమి ఇతరులది అని కొంతమంది కోర్టును ఆశ్రయించినట్లు సదరు భూమి సంబంధించిన పూర్తి వివరాలను గ్రామ పంచాయితీ గాని, తాసిల్దార్ గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు కానీ భూమికి సంబంధించిన రికార్డులను కోర్టుకు వివరించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారుల తమ వెంట తెచ్చుకున్న ప్రతులను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద

### వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాసరెడ్డి

### హుజూర్‌నగర్ సిఐ రామ లింగారెడ్డి





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : యువతకు అనంతమైన శక్తి ఉంది. యువత మేలుకో అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాసరెడ్డి, హుజూర్‌నగర్ సిఐ రామ లింగారెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. శుక్రవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న వివేకానందుడి కాంస్య విగ్రహానికి విగ్రహ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, పుర ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు పుర ప్రముఖులు మాట్లాడుతూ యువతకు అనంత మైన శక్తి దివ్యత్వాలు ఆధారంగా ఉన్నాయని ఆత్మవిశ్వాసం నింపిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి వ్యక్తుల చరిత్ర ప్రపంచ చరిత్ర అని తెలిసిన స్వామి వివేకానంద చిన్న వయసులోనే మరణించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, నమ్మకంతో చేసిన ప్రతి పని విజయం సాధించవచ్చు అని అప నమ్మకం మరణంతో సమానమని ప్రపంచ యువతకు ధైర్యం నూరిపోసిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. యువశక్తి ని గుర్తించి ప్రపంచానికి పరిచయం చేసిన ఆయన బోధనలు నేటి యువత తెలుసుకొని ఆచరణలో పెట్టాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, దొంగరి వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, అంకతా అప్పయ్య, కోటా సూర్యప్రకాష్ రావు, పొట్టు ముత్తు దయానంద్, కుక్కడపు రామ్మోహన్ రావు, పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

### పి.వి.శ్యామ్ సుందర్ రావు

### భాజాపా యాదాద్రి జిల్లా అధ్యక్షులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్: తుర్కపల్లి మండలం పడాల హైస్కూల్లో పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు సహకారంతో మహిళా మోర్చా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పథకాలను కళ్లకు కట్టిన విధంగా ముగ్గుల రూపంలో వేయడం జరిగింది. అదేవిధంగా పాల్గొన్న వారిందరికీ అభినందనలు తెలుపుతూ ప్రత్యేక బహుతనులు అందజేశారు. మహిళా అభ్యున్నతే మోదీ లక్ష్యం అన్నారు. మహిళా అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు వివరించి ప్రతి ఒక్కరు పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అందులో భాగంగా ఉజ్వల గ్యాస్, ఆయుష్మాన్ భారత్, రేషన్ బియ్యం, విశ్వకర్మ యోజన లాంటి మరెన్నో పథకాలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురిచంద్ర లక్ష్మి, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, జక్కుల శ్రీవాణి వెంకటేష్, మేకల లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షునిగా దాసరి మధు

### నియామక పత్రం అందిస్తున్న అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవేస్ చిస్తీ

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా 11వ వార్డు బొమ్మాయిపల్లి చెందిన దాసరి మధు ను నియమిస్తూ భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేస్ చిస్తీ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి మధు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తామని పట్టణంలో 35 వ వార్డులో యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తామని అన్నారు. నా నియామకానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తీ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అందుకుముందు మండల యువకులు నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా 85 మంది రక్తదాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు పోనుగోటి దామోదర్ రావు, మహేశ్వరం రమేష్, పగడాల ఆంజనేయులు, విజయ్‌కుమార్, వెంకటంపేట ఆంజనేయులు, రాజేందర్ నాయక్, అఖిలాష్, దశరథ, నరసింహ, శేఖర్, శ్రీరామ్, నీల శంకర్ పాల్గొన్నారు.

# అర్హులందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు చేసుకోవాలి

### హుజూర్‌నగర్ ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి




హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసేందుకు అర్హులైన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని హుజూర్‌నగర్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో అందరి సహకారంతో 80.96 శాతం ఓటు నమోదు కావడం శుభ పరిణామమన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఓటు నమోదు చేయించుకుని అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. 15 సంవత్సరాలు విద్యను అభ్యసించిన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఓటు నమోదు కు సంబంధించిన విషయాలను పట్టభద్రులు, ఉద్యోగులు, విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ తహసిల్దార్ ఎం. నాగార్జున రెడ్డి, నియోజకవర్గంలోని పలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో కూడారై ఉత్సవం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామం నందు శ్రీ ఆండాళ్ శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో 43వ మార్గళి ధను ర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా 27వ రోజున కూడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్రీ శ్రీరంగం పాండురంగచార్యులు అర్చకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము108 గంగాలములతో ప్రత్యేక పాయస ప్రసాదమును పెరుమాళ్ళకు ఆరగింపు చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభా వెంకటరెడ్డి,దుబ్బాక వాసన్న అనిల్ రెడ్డి వాసన్న, వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్దన్, చైర్మన్ ముషం రామస్వామి, పిల్లలమరి లక్ష్మయ్య, ఆనందం కృష్ణయ్య, గుర్రం బిక్షం, చెరుపెల్లి గోవర్ధన్, కేబుల్ టీవీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థంతో జై శ్రీ రామ్ యూత్ ఆధ్వర్యంలో

# క్విజ్ పోటీలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుముడ్ల గ్రామానికి చెందిన జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో తన మిత్రుడు సుంకరి రాము జ్ఞాపకార్థంగా క్విజ్ పోటీలు నిర్వహించి రాము కుటుంబానికి స్నేహితులు అండగా ఉంటారని క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల ఆవరణలో మండలంలోని ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ ఎలికట్టే, ఉరుమడ్ల, చిట్యాల, ప్రగతి హైస్కూల్,గ్రీన్ గ్రోవ్,హైస్కూల్ , ఠాగూర్ విద్యాలయం పాఠశాలల విద్యార్థులు ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నారు, పోటీలకు ముఖ్య అతిథులుగా చిట్యాల మండల విద్యాధికారి నర్సింహ,చిట్యాల ఎస్సై రవి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్నేహితుడే ప్రతి ఒక్కటి చూసుకుంటాడని స్నేహం ద్వారా మంచి చెడూ యువతకు ఇస్తుందని మిత్రుని తలుచుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలు ద్వారా స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయం క్విజ్ పోటీలు నిర్వహించిన మిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవి, ఎంపీటీసీ లక్ష్మీపతి గ్రీన్ లో పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,ఏవో పోల గోవర్ధన్,ఉరుమడ్ల జైశ్రీరామ్ మిత్ర బృందం,వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయ అక్షింతల ఇంటింటికి అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలో శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ అయోధ్య శ్రీరాములు లక్షింతలకు స్థానిక శ్రీకనకదుర్గా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం నుండి సీతారామ లక్ష్మణ హనుమంత విగ్రహాలను ఊరేగింపుగా దుర్గా ఆలయానికి ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు వందిరి గీతా రమేష్ , సీలివేరు మౌనిక శేఖర్, పాటి మాదవరెడ్డిలు తీసుకు వచ్చి కలశ స్థాపన పూజలను నిర్వహించారు. ఆనంతరం అక్షింతలతో పట్టణంలో ప్రత్యేక భజనలతో ఊరేగింపును నిర్వహించి ఇంటింటికి పంపిణి చేశారు. అంతకుముందు అయోధ్య రామాలయ నిర్మాణానికి కరసేవలో పాల్గొన్న కన్నెబోయిన మహాలింగం, సూర్యనారాయణ అంబరీష్ శర్మ, నాశ బోయిన నరసింహ, గుండ్ల నరసింహ, పొట్లపల్లి అశోక్ లను పట్టణ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనువాసులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, ఆలయాల చైర్మన్లు రంగా వెంకన్న. శీలా సత్యనారాయణ, ఎడ్ల ఆనంతరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, బొబ్బల శివశంకర్ రెడ్డి, చికిలంమెట్ల అశోక్, కూరేళ్ళ శ్రీను. గంజి గోవర్ధన్, ఎడ్ల మహాలింగం, గుండాల నరేష్ గౌడ్, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం




కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ యువ జన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, వేముల వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటేశ్వరరెడ్డి, రామారావు, బషీరున్నీసా బేగం, యాదగిరి, బలభీమరావు, రాజేష్, మమత, జ్యోతి పాల్గొన్నారు.

# కారులో చెలరేగిన మంటలు ప్రయాణికులు సురక్షితం



చిట్యాల, మేజర్‌న్యూస్ : జాతీయ రహదారి 65 పై సంక్రాంతి సెలవులు రావడం తో హైదరాబాదు నుండి గుంటూరుకు AP 28BY1171 నెంబరు గల స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో వెలిమినేడు ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు చేరుకోగానే అకస్మాత్తుగా కార్ ఇంజన్ నుండి పొగలు రావడం తో వెంటనే అప్రమత్తమై కారు ప్రయాణిస్తున్న ఎన్ మోహన్ రామ్, స్నేహితుడు రొడు ప్రక్కన నిలిపివేసి కారు నుండి ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. కారులో పెద్ద ఎత్తున మంటలు రావడం పూర్తిగా దగ్ధమవుపోవడం జరిగింది. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రామన్నపేట మండలంలో ఆన్లైన్ విధానం పరిశీలన

## అధికార జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో జాగ్రత్త గా చేయాలని, అధికారులకి జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా అన్నారు. శుక్రవారం రామన్నపేట తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ఆన్లైన్ విధానంను ఆయన పరిశీలించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ, జలెందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా భావాలను పెంపొందించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సేవా భావాలను పెంపొందించుకోవాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల అన్నారు. శుక్రవారం పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యూనిట్ 1,యూనిట్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావాలను అలవర్చుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేలు ,ఎంపీటీసీ యాదగిరి ,ఉపసర్పంచ్ సాయిరాం, కళాశాల ప్రిన్సిపల్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయి వర్ధన్ ,జ్యోతి సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు చేరాల నరసింహ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సార సరస్వతి బాలయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానందుని సేవా భావాలను అలవర్చుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ ,లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అంకం యాదగిరి ,డైరెక్టర్ చేరాల ప్రకాష్ ,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గోశిక కార్తీక్,సభ్యులు అంకం మురళి,భోగ రఘు ,కిష్టోజు బ్రహ్మాచారి,జానకిరాములు, కిష్టోజు ప్రభాకర్ చారి,వంగూరి అంజయ్య,ఎర్రగుంట్ల చంద్రం,బుచ్చిబాబు, గాండ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు. ది%జణూా% గంధం పద్మావతి, 8వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ నాయక్ , మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతి ఒక్కరూ తమ స్వ శక్తిపై కుటుంబానికి సపోర్టుగా ఉండాలని %జూఎజూఅస్ ూజు%, పోక్సో చంట్టం గురించి, లింగ వివక్షత పై, సఖి 181 గురించి, రక్తహీనత అమ్మాయిల చదువు ఆరోగ్యము, అలాగే 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు వివాహం చేయడం వలన శారీరక మానసిక ఎదుగుదల ఉండదని కనీసం పిల్లలు తమ కాళ్ళపై తాము నిలబడే విధంగా డిగ్రీ వరకైనా చదివించాలని ఆపైన వివాహం చేయాలని 18 సంవత్సరాల లోపు వివాహం చేస్తే చట్టరీత్యా నేరం అని, అలాగే ప్రీ స్కూల్ ప్రాముఖ్యత గురించి అనగా బాల్యారంభదశలోనే పిల్లలు ప్రతి ఒక్క వస్తువుని అబ్జర్వ్ చేస్తారని చూసి నేర్చుకుంటారని వారిలో ప్రేరణ కల్పించి వారికి ఆడుతూ పాడుతూ విద్యా నేర్పించడం వలన చాలా చురుకుగా తయారవుతారని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య అందుబాటులో ఉన్నాది పిల్లలకు అవసరమైన ప్రీస్కూల్ మెటీరియల్ అనగా ఎల్కేజీ యూకేజీ బుక్స్ కూడా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్నాము అందరూ పిల్లలని అంగన్వాడీ కేంద్రంలో నాలుగు సంవత్సరాల వరకు ఉంచాలని వారు ఇక్కడే %ూఖ+,ఖఖ+%,వరకు ఇక్కడే నేర్చుకుంటారని,అవగాహన కల్పించడం జరిగింది.... కార్యక్రమంలో సూపర్వైజర్ %ని%. రమాదేవి అంగన్వాడీ టీచర్స్ %ూ%. కవిత, హనిమి, మంజుల, పద్మమ్మ, మహిళలు కిశోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛతకు మారుపేరు నిజాంపేట్ మున్సిపాలిటీ : మేయర్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పరిశుభ్రత, పచ్చదనం, స్వచ్ఛతకు మారుపేరుగా నిజాంపేట్ మున్సిపాలిటీ నిలుస్తున్నదని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొ న్నారు. మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను సీనియర్ నాయకులు, యువ నాయకులు, నిజాంపేట్ గ్రామస్థులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందిన నేపథ్యంలో మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మేయర్ దంపతులకు అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను, శ్రీ రాముడి చిత్ర పటాన్ని శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర సభ్యులు అందజేశారు.

# వెంకటగిరిలో పీజేఆర్ జయంతి వేడుకలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి

## పీజేఆర్ సేవలు కొనియాడిన సురేంద్ర యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రజాబంధు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి సేవలు స్ఫూర్తి దాయకం అని జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం వెంకటగిరిలో లో యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏ.సురేంద్ర యాదవ్ ఆద్వర్యం లో పీజేఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పీజేఆర్ విగ్రహం కి పూలా మాలలు వేసి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమం లో అఫ్జల్ఖాన్, శ్రీశైలం యాదవ్, గాంధీ, ఫణి, అసద్, ప్రసాద్, రాంలాల్, రవి యాదవ్, రామస్వామి, సామ్యూల్, గోపాల్ సింగ్, సంతోష్, కాసర్ జహా, కునాల్ జాదవ్, మహేంద్ర జాదవ్, వెంకట్ రెడ్డి, పీజేఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# 1969 తెలంగాణ ఉద్యమ కారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : 1969 తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి అధ్యక్షుడు మాజీ మంత్రి మేచినేని కిషన్ రావు డిమాండ్ చేశారు. ఇందుకోసం చట్టబద్ధమైన కమిటీని వేయాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదావు 250 గజాల ఇంటి స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, అందుకు సంబంధించిన నియమ నిబంధనలను వెంటనే విడుదల చేయాలన్నారు ఉద్యమకారులు దాదావు 75 శాతం మంది మృతి చెందారని ఉన్న వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వాలని కోరారు వృద్ధాప్యంతో అనారోగ్యంతో చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని ఉద్యమకారులందరికి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. 1948 తెలంగాణ ప్రాంత విమోచనకై పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధులను తెలంగాణ రాష్ట్ర స్వావలంబనకై పోరాటం చేసిన 1969 ఉద్యమకారుల చరిత్రను భావితరాలకు తెలియజేసేలా 100 ఎకరాల స్థలాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కేటాయించి స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేయాలని అధికారిక కమిటీని వేసి అందులో ఉద్యమకారులకు అవకాశం కల్పించి న్యాయం చేసేందుకు కృషి చేయాలని కోరారు ఉద్యమ సమితి సెక్రటరీ జనరల్ దుశర్ల సుదర్శన్ రావు మాట్లాడుతూ తొలి ఉద్యమకారుల స్ఫూర్తితోనే మలి ఉద్యమం సాధ్యమవడంతోపాటు రాష్ట్రం సిద్ధించిందన్నారు అయినప్పటికీ ప్రభుత్వాలు ఉద్యమకారులను పక్కకు పెట్టాయని ఆరోపించారు ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు కార్యక్రమంలో ఉద్యమ సమితి నేతలు ప్రొఫెసర్ ఉపేందర్ రెడ్డి, మంకాల రాజి రెడ్డి, వనం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఐక్య సాధన సమితి కాలమానిని ఆవిష్కరించిన బుర్ర వెంకటేశం

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గౌడ ఐక్యసాధన సమితి నూతన సంవత్సర కాలెండర్ను బీసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం , సంఘం అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్ కలిసి ఆవిష్కరించారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో కాలమాని ఆవిష్కరణ అనంతరం బుర్ర వెంకటేశం మాట్లాడుతూ.. గత 12 ఏండ్లుగా గౌడ జాతి జాగృతం కోసం అంబాల నారాయణ గౌడ్ చేస్తున్న కృషిని అభినందనీయమని కొనియాడారు.రాష్ట్రంలోని బీసి కులాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు కుల సంఘాల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు.తమ జాతిని సంఘటితం చేసి వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలతో కొట్లాడేది,విన్నపాలను అందించేంది కుల సంఘాలేనని అన్నారు.గత ప్రభుత్వ కాలంలో అంబాల గౌడ జాతి సమస్యల పై తమతో ఎన్నో పర్యాయాలు చర్చించి,పథకాల ఆవిష్కరణలో ముఖ్య పాత్ర పోషించాడని గుర్తు చేశారు.ఇక ముందు కూడా జాతి సంక్షేమం కోసం ముందువరసలో నిల్చొని , దిశా నిర్దేశకుడిగా ఉండాలని ఆకాంక్షించారు.తాను కూడా బీసి కులాల అభివృద్ధికి తన వంతు సాయం అందజేస్తానని వెల్లడించారు.తమ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించిన బుర్ర వెంకటేశంకు



ఈంసదర్భంగా అంబాల కృతజ్ఞతులు తెలిపారు.ఈకార్యక్రమంలో బీసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగెంధర్ గౌడ్,ఇతర నేతలు పాల్గోన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక 127 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళా వేదిక జాతీయకన్వీనర్ అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో జనవరి 21న హైదరాబాదులో నిర్వహించే శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం బ్రోచర్ ను బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఓక్ వ్యాలి స్కూల్‌లో నెలకొన్న సంక్రాంతి సంబరాలు



కాప్రా ఓక్ వ్యాలీ స్కూల్లో చిన్నారులంతా సంక్రాంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి ముగ్గుల పోటీలలో మరియు గాలిపటాల పోటీలలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన వారికి స్కూల్ చైర్మన్ ఇన్నా రెడ్డి , డైరెక్టర్ అంథోని మేరీ లు బహుమతి ప్రధానం చేశారు.

# నాలాను పరిశీలించిన కార్పొరేటర్



కుషాయిగూడ లోని శ్రీ సాయి క్రిష్ణ ఎనక్లేవ్ లోని నాలను ,పక్క కాలనీ విరాట్ నగర్ కాలనీ లో నాలలో వ్యర్థాలను పోసి నాలను అక్రమించుకొని కాంపౌండ్ వాల్ ను కట్టడం తో ఇట్టి విషయాన్ని శ్రీ సాయి కృష్ణ ఎనక్లేవ్ అధ్యక్షుడు కుమార స్వామి , ప్రధాన కార్యదర్శి తిరుమల రెడ్డి వెంటనే కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దృష్టికి తీసుకె ళ్లారు దీంతో శుక్రవారం సాయి కృష్ణ ఎనక్లేవ్ ప్రధాన నాలా ను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు అనంతరం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ఇట్టి విషయం పై త్వరలోనే చర్యలు తీసుకుంటానని నాలాను కబ్జా చేస్తే ఎంతటి వారయిన ఉపేక్షించేది లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమారస్వామి, తిరుమల రెడ్డి రామచంద్ర రెడ్డి , శ్రీనివాస్, రమేష్ చౌదరి తో పాటు పార్టీ సీనియర్ నాయకులు కనకరాజ్ గౌడ్ పాల్గొన్నారు.



అయోధ్య శ్రీరాముని పూజ అక్షింతలు శ్రీ సాయిరాం స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి వెంకటేశ్వరరావు కి అందజేస్తున్న సమాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ. **జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# న్యాయవాదుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన మార్చుకోవాలి

## - లేకపోతే ఉద్యమిస్తాం-న్యాయవాది క్రాంతి కుమార్ బందెల



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వృత్తిరీత్యా తమ క్లైంట్లను కలవడానికి పోలీస్ స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారిని బెదిరిస్తూ అవమానలకు గురి చేస్తున్నారని ఇండియన్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయవాది క్రాంతి కుమార్ తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల చర్యలను న్యాయవాదుల సమాజం ఎన్నడూ సహించబోదని,ఈ సందర్భంగా కొన్ని రోజుల క్రితం ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఒక పోలీస్ స్టేషన్ లో ఒక సివిల్ కేసు విషయంలో న్యాయవాది తో అసభ్య పదజాలం ఉపయోగించిన ఘటనను ఉదాహరించారు.ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, న్యాయవాదులంటే అంత చులకననా అని ప్రశ్నించారు.వెంటనే ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి పోలీస్ స్టేషన్ల లోని అధికారులకు సూచనలు చేసి పోలీస్ స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా చూడాలన్నారు. న్యాయవాదులందరం మా స్వలాభానికి కాకుండా జ్యుడీషియరీ వ్యవస్థకు కట్టుబడి తమ వృత్తి చేస్తున్నామని, న్యాయ వ్యవస్థకు లోబడి న్యాయవాదుల హక్కులను కాపాడడానికి కృషి చేయాలని న్యాయవాది క్రాంతి కుమార్ బందెల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని వెంటనే పై స్థాయి అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, న్యాయవాదుల పట్ల వారి వృత్తి రీత్యా రాజ్యాంగం లోని, జ్యుడీషియరీ విధానంలోని నియమ నిబంధనలను అనుసరిస్తూ న్యాయవాదులకు తగిన మర్యాదని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన అనేకమైన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు తమ దురుసు ప్రవర్తనను మార్చుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా గతంలో పోలీసుల అత్యుత్సాహం, దురుసు ప్రవర్తనకు గురైన బాధితుడే అని గుర్తు పెట్టుకోవాలని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ హనుమంతరావు పోలీసుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గతంలో చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా చిత్తశుద్ధితో పోలీసు శాఖకు తమ వంతుగా హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. లేకపోతే రానున్న రోజులలో న్యాయవాదులం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు న్యాయవాదులు కుమార్ యాదవ్,హ.....ర్ష, రాహుల్ కనకం,కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా దేశానికి ఇందిర చేసిన సేవలు అమోఘం : జగదీశ్వర్ గౌడ్

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రధానిగా దేశానికి ఇందిర చేసిన సేవలను అమోఘం అని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్టలోని ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించే అదృష్టం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భారత దేశాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకువెళ్లిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం పేద ప్రజల ఆశాజ్యోతి, కార్మిక నాయకులు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ రెడ్డి, నరేందర్, శ్రీనివాస్ చారి, యువరాజ్, లక్ష్మణ్, రవీందర్, హేమావతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్ప్రింట్ డయాగ్నోస్టిక్ సెంటర్ హెల్తీ న్యూ ఇయర్ ప్యాకేజీ ఆవిష్కరణ

## ప్రత్యేక ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి : కార్పోరేటర్లు కొప్పుల, రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః స్ప్రింట్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఎల్బీనగర్‌లో హెల్తీ న్యూ ఇయర్ ప్యాకేజీని కార్పోరేటర్‌లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి లాంచ్ చేశారు. కేవలం 2499 రూపాయలకే 19కి పైగా టెస్టులతో పాటు అల్ట్రాసౌండ్ లాంటి ఎన్నో టెస్టులను స్థానికులకు అందిస్తున్నారు. ఈ ప్యాకేజీ ని ఎల్బీనగర్ తో పాటు పరిసర ప్రాంత కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని ఈ సంధర్భంగా కార్పోరేటర్లు తెలిపారు. అత్యాధునిక వైద్య పరమైన యంత్రాలతో కూడిన స్ప్రింట్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్ తో పాటు పేషెంట్ కి కావాల్సిన అన్ని టెస్టులు అందుబాటులో ఉన్నాయని సెంటర్ హెడ్ రోహిత్ పరాంకుశం తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో యువక్రాంతి యాత్ర, ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో యువ క్రాంతి యాత్ర .ఎస్. భాస్కర్ గిరి అధ్యక్షతన స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ ఎమ్మెల్సీ బీజేపీ నేత ఎన్. రామచంద్ర రావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వారాసిగూడా శివాజీ విగ్రహం దగ్గర నుండి మొదలై బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున యువకులు వివేకానంద నినాదాలతో జాతీయ పతాకాలతో మెట్టుగూడ, శాంతి నగర్, లాలాపేట్‌లోని బొడ్రాయి దగ్గర గల స్వామి వివేకానంద విగ్రహ ప్రాంగణానికి చేరుకుని పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు భరత్ తాటి, సందీప్, గంగాధర్, వేణు, సాయినాథ్, అజయ్, అరవింద్, ఉదయ్, లడ్డు, ఉపేందర్, సూర్య, నీలం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మస్తాన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## యువతకు వివేకానందుడు ఆదర్శం





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్, 'వీ-టీమ్' అధ్యక్షుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శ్రీ వివేకానందనగర్‌లోని తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వి.టీమ్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాల వేసి, కేక్‌కట్‌చేయించి, సాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరానికి వివేకానందుడు ఆదర్శప్రాయుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, స్ఫూర్తి ప్రధాత, దేశ ప్రతిష్ట విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి అని ఆయన గొప్పతనం వివరించారు. అనంతరం శ్రీ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, సంపత్ రెడ్డి, పిల్లి తిరుపతి, జి.రవీందర్ ముదిరాజ్, ఏడుకొండలు, జ్ఞానేశ్వర్, యోగిరాజు, జనప్రియనగర్ శ్రీనివాస్‌రెడ్డి, పి.అంకమ్మరావు, బి.రాజారెడ్డి, పి.సుధాకర్, డి.ఆదినారాయణ, ఎస్.సతీష్ రెడ్డి, బి.రవి, ఆర్.సత్యనారాయణ, ష్యామ్‌సుందర్ రెడ్డి, ఎ.రమేష్, గమ్మిడి రాజు, చెల్లయ్య, పి.సంజీవరావు, బొల్లు శ్రీనివాస్‌రావు, ఆవుల ఆంజనేయులు, చప్పిడి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### ఈ ఆర్థిక సంవత్సరంలో దక్షిణ ప్రాంతంలో

# రూ. 9,500 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యంగా ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్

హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్-ఫస్ట్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ భారత దేశంలో అసెట్స్ అండర్ మేనేజ్ మెంట్ () లక్ష్యం కింద రూ. 9,500 కోట్ల ఆస్తులను సాధించడంపై దృష్టి పెట్టింది. సంస్థ యొక్క బలమైన వృద్ధి వ్యూహం అఫర్డబుల్ హౌసింగ్ ప్రాజెక్ట్ లు () మరియు బెనిఫిషియరీ లెడ్ కన్స్ట్రక్షన్ () పథకాలు వంటి వివిధ హౌసింగ్ స్కీమ్లపై దృష్టి సారిస్తుంది.సామాన్యులకు సరసమైన గృహాలను అందించాలనే లక్ష్యంతో కూడిన పోర్ట్ ఫోలియోతో ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వేలాది మంది వ్యక్తుల, కుటుంబాల గృహ అవసరాలను విజయవంతంగా తీర్చింది. ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కి గృహనిర్మాణం కల్పించడంలో ఉన్ననిబద్ధత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సంస్థ అత్యుత్తమ పనితీరు ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. 2023 నవంబర్ 30 నాటికి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాష్ట్రంలో సుమారు రూ.4,495 కోట్లను పంపిణీ చేసింది. ఇందులో గణనీయమైన భాగం సుమారు రూ. 310 కోట్లు బీఎల్ సీ పథకం కింద కేటాయించబడింది మరియు మిగిలిన రూ.3,598 కోట్లు అందుబాటు ధర ఇళ్ల రుణాల కోసం కేటాయించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల్లోని 60కి పైగా శాఖల నెట్వర్క్ తో ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ పటిష్ఠ ఉనికి కలిగిఉంది.ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సౌత్ జోనల్ సేల్స్ హెడ్ శ్రీక్రాంత్ నామాల మాట్లాడుతూ, ఐఐఫ్ ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సుస్థిరమైన ఇంటి యాజమాన్యాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రతి వ్యక్తి మరియు కుటుంబం వారి స్వంత ఇంటిని సాధించాలనే ఆశయాన్ని నెరవేర్చడానికి కట్టుబడి ఉందన్నారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాత

## దుడుకు లక్ష్మీనారాయణ

*నల్లగొండ జిల్లా బ్యూరో*



స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత, మారదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు దుడుకు లక్ష్మీ నారాయణ అన్నారు. వివేకానంద 161 జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రోడ్‌లోని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణ యాదవ్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ళ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం రమేష్ యాదవ్, గడ్డం దశరథ, జెరిపోతుల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా కుడార్తె ఉత్సవం







నల్లగొండ అర్బన్‌న్యూస్ : ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శుక్రవారం రామగిరి సీతా రామచంద్ర స్వామి ఆలయంలో 108 ఇత్తడి గంగాళాలు, 54 వెండి గిన్నెలు పరమానాన్ని చేయించి నైవేద్యంగా అర్చకులు గోదారంగమన్నార్ స్వామి నివేదించారు. తిరుప్పావై వ్రతంలో నేడు 27 వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవనకర్త శ్రీ మాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృషమాచార్య మాట్లాడతూ గోదాదేవి 30 రోజుల ధనుర్మాస వ్రతాన్ని చక్కగా ఆచరించి తాను గొప్ప ఫలితాన్ని పొంది ఈ లోకానికి ఆచరణ యోగ్యమైన వ్రతాన్ని ఇచ్చింది. ఈ రోజు విశేషం ఏంటంటే గోదాదేవి సుందుర బాహువు అనేటువంటి భగవంతుడికి మొక్కింది ఏమని అంటే స్వామి నాకు రంగనాథుడితో వివాహం అయితే నీకు 108 గంగాళాల పాయ సాన్నీ చేయిస్తాను.. అయితే ఈ మ్రొక్కు మొక్కిన మూడో రోజు గోదాదేవి శ్రీ రంగనా థుని చేరింది. ఈ మ్రొక్కును అమ్మ గోదాదేవి తీర్చలేకపోయింది. ఆ తరువాత కాలంలో వచ్చిన భగవద్ రామానుజాచార్య స్వామి గోదాదేవి చరిత్ర తెలసుకొని గోదాదేవి యొక్క మొక్కును సుందర బాహు అనే ఆ భగ వంతుడికి అమ్మ గోదాదేవి యొక్క మొక్కును చెల్లించారు. ఈ నాటికి ఆ సంప్రదాయాన్ని అని శ్రీ వైష్ణవ దేవాలయాలలో భక్తులందరూ కూడా అమ్మ మొక్కిన మొక్కును అమ్మ తరపున తాము చెల్లించినట్టుగా భావించి 108 గంగాళాలతో సాయస నివేదన చేసి స్వామికి నివేదన సమర్పిస్తారు. అనంతరం భక్తులకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి జయరామయ్య, వికాస తరంగిణి భక్తులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ వాటర్‌మెన్ కుటుంబానికి

# బియ్యం అందజేసిన ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ వాటర్ మెన్ పోతరాజు కిష్టయ్య సతీమణి పోతరాజు లచ్చుమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మర ణించగా దత్తాయపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ప్రస్తుత తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ శుక్రవారం నాడు మృతురాలి నివాసానికి వెళ్లి కుటుం సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ పితృమూర్తి అయిన సిపిఎం నాయకులు కీర్తి శేషులు, కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంపలో దేవరుప్పల బాలయ్య, ద్యానబోయిన వెంకటేష్, కొడారి పరమేష్, ఆవుల సత్తయ్య, పోతరాజు లక్ష్మి నరసయ్య, బాలయ్య, యాదగిరి, గణేష్, రాజు, కరుణాకర్, వెంకటేష్ లతో పాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంద సత్యనారాయణ వర్ధంతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు సమీపంలో గల సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వర దేవస్థానం వద్ద సర్వదేవ సన్నిధి సురేంద్రపురి సృష్టికర్త,కీర్తిశేషులు..కుందా సత్యనారాయణ వర్ధంతిని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.మొదటగా కుందా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈపూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుందా ప్రతిభ, చైర్మన్ కుటుంబ సభ్యులు,కుందా కళాధామమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## - విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని శ్రీ బీర్ల ఐలయ్య గారు అన్నారు.శుక్రవారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని వంగపల్లి,చిన్న కందుకూరు,బహుపేట,తాళ్ల గూడెం గ్రామల్లో పలు అభివృద్ధి కార్యక్రమల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వంగపల్లి గ్రామంలో రైతు వేదిక భవనం,అనంతరం గ్రామపంచాయతీ వ్యాపార సముదాయ భవనం ప్రారంభించి,అంగన్వాడి భవననిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిన్న కందుకూరు గ్రామంలో రజక సంఘ భవనం,మండల పరిషత్ ప్రాథమిక పాటశాల భవనం,గ్రామంలో నెల కొల్పిన సిసి కెమెరాలను ప్రారంభించారు. బహుపేట గ్రామంలో రెండు సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత స్వామి వివేకానంద విగ్రహన్నీ ఆవిష్కరించారు. అనంతరం కురుమ సంఘ ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. తాల్లగూడెం గ్రామంలో గౌడ సంఘ భవనాన్ని ప్రారంభించారు.





ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రతి లబ్ధిదారుడికి అందజేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అత్యవసరమైన పనులకు ఎస్టిమేషన్ చేయిస్తే నిధులు తీసుకొస్తామన్నా రు. పార్టీలకు అథితంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.చిన్న కందుకూరు గ్రామంలో నిధులు లేకున్నా గ్రామస్థులు కలసి సీసి కెమెరాలును ఏర్పాట్లు చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని బీర్ల అన్నారు.

# ఉపాధి హామీ పనులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## - డీపీ కాళిందిని

చిట్యాల, మేజర్‌న్యూస్ : అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిఆర్డిఓ కాళిందిని తెలిపారు.మండల పరిధిలోని మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల పై చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని సామాజిక తనిఖీ బృందాలు మండలం లోని 18 గ్రామపంచాయతీలో నిర్వహించిన తనిఖీ రిపోర్టుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డివో కాలిందిని మాట్లాడుతూ 2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.2కోట్ల 4 లక్షల రూపాయల వేతనాల ను కూలీలకు చెల్లించారని,రూ.17 లక్షల 81వేల రూపాయలు మెటీరియల్ కు అయిన ఖర్చు చేశారన్నారు. తక్కువ పనులు చేసిన కూలీలకు ఎక్కువ డబ్బులు చెల్లించడం జరిగిందని వాటిని రికవరీ చేసి డిడి రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. సంబంధిత అధికారులకు మెమో జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో పనులకు సంబంధించిన బోర్డుల ఏర్పా టు చేయాలని ఎన్ని లక్షల పనులు చేశారు,ఎక్కడెక్కడ ఎన్ని పనులు చేశారు,ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరిందనే విషయాలకు సంబంధించిన బోర్డుల్లో పొందు పరచాలని సూచించారు.సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.విధి నిర్వహణలో అలసత్వం వద్దని, పొరపాట్లు పునరావృతం కాకుండా సరిదిద్దుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పథకం పనులలో నిర్దేశించే పనుల విషయంలో తప్పనిసరిగా పంచాయతీ క్యాదర్శుల సహకారంతో గ్రామ సభలు నిర్వహిచి చేపట్టాల్చిన పనులను నిర్ధారించేలా తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డివో నవీన్ కుమార్, అదనపు పిడి ఉపేందర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ గోరి, డివిఓ వేణుగోపాలరావు, ఎ ఎం డివిఓ గౌతమి, ఏపీవో శ్రీలత, ఎస్ఆర్పి రాజు, ఈసీ మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

